


# కవితా!

సమకాలీన కవితల కాలనాళిక

30

జూలై - ఆగస్ట్ 2015



# కవితా! 30

సమకాలీన కవితల కాలనాళిక

నిర్వాహక సంపాదకులు : శ్రీశ్రీ విశ్వేశ్వరరావు

సెల్ : 94906 34849

సంపాదకులు : బండ్ల మాధవరావు

సెల్ : 88976 23332

ముఖచిత్రం : టి. శ్రీనివాసరెడ్డి

సెల్ : 98480 74688

లే-అవుట్ : ఎ. గిరిధర్

సెల్ : 9704244344

మాట్లాడండి ! రాయండి !! కలవండి !!!

సాహితీమిత్రులు

Regd. No. 48/2012/IV విజయవాడ.

28-10-26/1, మసీదు వీధి, అరండల్‌పేట, విజయవాడ - 2

ఫోన్ : 0866 2433359 సెల్ : 9392971359

kavita.viswam@gmail.com



కవులు, రచయితల అభిప్రాయాలు వారి వారి స్వంతం. అవన్నీ అనివార్యంగా పత్రిక అభిప్రాయాలు కానవసరం లేదు. - పబ్లిషర్స్



కవిత్వ ప్రేమికులకు....

సాహిత్యాభిమానులూ, కవిత్వ ప్రేమికులూ తమ సంఘీభావం తెలుపుతూ...

సంవత్సరం పొడవునా

**కవితా!** మీ తలుపు తట్టేందుకు

200 రూపాయలు సాహితీమిత్రుల పేర

M.O., D.D పంపగలరు.


కరిగే కాలంలో చెదరని మధుర స్మృతులకు ప్రతిబింబాలు ఫొటోలు. ప్రతి సన్నివేశాన్ని కెమెరాలో బంధించి జీవిత కాలం వాట్ని పదిలంగా దాచుకొని అప్పుడప్పుడూ ఆ జ్ఞాపకాల వీధుల్లో తనివితీరా విహరించడానికి వీలయ్యే పరికరాలు ఫొటోలు. ఓ మాట వింటే కొన్నాళ్లకు మర్చిపోతాం. ఓ సన్నివేశమో ఓ దృశ్యమో కొన్నాళ్లకు మనసు పొరల్లో అట్టడుగుకు వెళ్లి పోవచ్చు. ఆ అట్టడుగు జ్ఞాపకాల్ని తవ్వి తలపోసుకొనే ఆయుధం ఫొటో. ప్రతి ఫొటో వెనుక ఓ కథ ఉంటుంది. ఓ అనుభూతి దాగుంటుంది. ఓ సంభాషణ వినబడుతుంది. ఇంతటి తీపిగుర్తుల ముద్రలు వేసే ఫొటోగ్రఫీకి ఓ పండుగ రోజుంది. అది **'ఆగస్ట్ 19. అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం'** సందర్భంగా ఫొటోగ్రాఫర్స్ కి అభినందనలు తెలియజేస్తూ చాయా చిత్రాల్ని కవిత్వాన్ని కలిపి *కవితా!* మీ ముందుకు వస్తున్నది.

## సంస్మరణ

సాహితీ సాంస్కృతికోద్యమ బాటసారి
విరసం పుట్టుక నుండీ
తన జీవితకాలం చివరి వరకు
అనేక రకాలుగా విరసం తో మమేకమైన
ప్రముఖ సాహితీవేత్త
**'చలసాని ప్రసాద్'** మరణం
సాహితీలోకానికి తీరనిలోటు.
ఆయన మరణానికి సాహితీమిత్రులు
సంతాపాన్ని ప్రకటిస్తున్నారు.

# ధూప నైవేద్యం

కోడూరి విజయకుమార్ - 83309 54074

ఎక్కడెక్కడో తిరిగి తిరిగి వొచ్చాను
భారాన్నంతా మోసుకుంటూ వొచ్చాను
ఎక్కడెక్కడి దిక్కుమాలిన గాలులో కమ్ముకుని
దుమ్ము కొట్టుకు పోయి వొచ్చాను
మిత్రమా ....
మలినమైన దేహం గురించిన చింత లేదు
తారసపడిన మనుషులు కొందరు
నా అంతర్లోకాన్నీ కొంత మలినం చేసారు
నాలుగు చెంబుల నీళ్ళు కుమ్మరించుకుని
దేహాన్ని శుభ్రం చేసుకుని ఈ మూలన కూర్చున్నా
మిత్రమా .....
నిశ్చలంగా వున్న ఆ మూర్తికే కాదు
తారసపడిన కొందరు మనుషుల
మాటల మకిలి అంటి అలజడితో వున్నాను
కాసింత సాంబ్రాణి ధూపాన్ని నాకూ ప్రసాదించు■

# స్వచ్ఛత

అనిల్ డ్యాని – 970 3336688

గాఢనిద్రలోకి వెళ్ళినతరవాత
ఒక లోకం కళ్ళముందు పరుచుకుంటుంది
నకిలీ మకిలి అంటుకున్న లోకంలోనుంచి
స్వచ్ఛతకోసం మనసు ఆరాటపడుతుంది
రెండు జంటలు కలిసి మూడు ముళ్ళేసుకున్నాక
మనసులు కలిసాక, తనువులు అలిశాక
మనసు మళ్ళీ మకిలితనం అంటని ఓ
బంధం కోసం ఆరాటపడుతుంది
నలుసొకటి కడుపులో పడగానే
తనరూపం కోసం, తాను పంచబోయే
రక్త మాంసాల కోసం
ఎదురు చూపొకటి మొదలౌతుంది
లేలేత పాదాలు, చక్రాల్లాంటి కళ్ళూ
అచ్చు తనరూపమే మళ్ళీ ముద్రింపబడ్డాక
ఆరాటం అంతా ప్రేమౌతుంది
ప్రేమ గుండెల్లోనే కదా ఉంటుంది
తాను పడిన శ్రమంతా మర్చిపోతూ
గుండె భారం తీరేలా, ఆకలి తీరుస్తుంది
ఆకలి తీర్చే ఆ కనులు
ఆకలి తీర్చుకునే కనులు
స్వచ్ఛమైన అనురాగాల్ని అందిపుచ్చుకుంటాయి
మాటలుండకపోయినా
ఆ భావం ఆ కనులకే తెలుసు. ■

# ఎవరు ఎవర్ని చూస్తున్నారు?

పసునూరు శ్రీధర్ బాబు - 8121303903

ఒక నల్లని ఏకాంతంలో
వెన్నెల గాజుబొమ్మ
విచ్చుకుంటున్నప్పుడు
చెక్కిళ్ళ మీంచి...
చెమ్కీల పరదాల మీంచి
జారిన చూపుల చందన పరిమళంలో
ఎవరు ఎవర్ని చూస్తున్నారు?

అక్షరాలలో అంతరంగం కనిపించినట్లు
అంతః గగనంలో
అక్షరాలు పక్షుల్లా ఎగసినట్లు
అద్దానికి అటూ ఇటూ
ఎవరు ఎవర్ని పరికిస్తున్నారు?

కాటుక రేఖల లేపనంలో
ఏ శ్రావణ మేఘాలాపనలో వినిపిస్తుంటే
తీయని స్వరాలు రెక్కలు
వాల్చిన పెదాల నడుమ
నలిగిన సిగ్గుల పరాగం
రాలిపోతుంటే...
వింటూ...వింటూ...
చూస్తూ... చూస్తూ...
ఒక సంగీత రూపకంలా...
చీకటి శిలల మీంచి వెన్నెల వాగులా
వాగు తరగల నుంచి
ఆకాశానికి వీచే ధూమంలా
నిన్ను చూస్తున్నప్పటి ప్రపంచంలో నేను
నీ అద్దమై నేను
నీ అందమై నేను ! ■

# గుండె కుండీ

మందరపు హైమవతి 94410 62732

నవ్వు నాన్నా ! నవ్వు!
అలా నవ్వుతునే వుండు
అమాయకత్వం బాల్యం నదిలో
సదా ఈతలుకొట్టే బాలుడివి
అలా నవ్వుతునే వుండు –
చిరుగాలి డోలలో ఊగే పూ బాలో
మబ్బుల నావలో పయనించే నక్షత్రబాలికో
మెరుపుల తగరపు కాగితమో
రాలిపడిన పక్షి ఈకో
కీయిస్తే కదిలే బొమ్మో

అట్టపెట్టలో దాచుకొన్న మువ్వలో
పుస్తకాల పుటల్లో భద్రపరచుకొన్న నెమలీకో
పురి విప్పిన మయూరమో
గంతులు వేసే కుందేలుపిల్లో
చకచకా పాకే ఉడుతో
నీ ఆనందానికి కారణం కావచ్చు
అకారణమైనా కావచ్చు

అలా నవ్వుతునే వుండు
చిన్నతనం రెక్కలు విరిగిపోయాక
పెద్దరికం కొమ్ములు మొలిచాక
నవనిధులు నీ ముందు రాశిపోసినా
బంగారు గనులే తవ్విపోసినా
పాలరాతి భవనాల్లో
పట్టుపరుపులపై పవళించినా
నీ గుండె కుండీలో
ఓ నవ్వు పువ్వు పూయక పోవచ్చు. ■

# నీ రాకకై

పాలపర్తి అన్నపూర్ణ శ్రీకాంత్

నీ రాకకై ఎదురు చూపులో
అస్తమించిన ఉదయాలు,
అలవాటుగా మారిపోతాయి

విషాద మానస నిశీధిలో
నీ జ్ఞాపకాల సవ్వడి
నాకు తోడై నిలుస్తుంది.

రాగమాలికల రహస్తంత్రి
గాలి అలలపై తేలియాడుతూ
నా చెవిని చేరుతుంది.

క్షణ క్షణం, ఈ నిరీక్షణం
మారే క్షణం, మరేక్షణం ?

కొడిగట్టే దీపంలా
అడుగంటిన ఆశలతో
ఆరేదీపాల వెలుగులో

ఎదురు చూపుల వేడుకోలు
దక్కేనా ఎదురుకోలు? ■

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kavitaa+30**

* * *